

# అతడి కథ...అసలు కథ

[illegible] నగిలిన అధ్యాయాన్ని వివరిస్తే అతిగ్రంథం. అతడి జీవితాన్ని సరిగ్గా పోల్చుకోవాలని వస్తే బ్రోకెన్ గ్లాసుతోనే— అదృష్ట వంతుణ్ణి చరిపేవాడూ లేడు దురదృష్ట వంతుణ్ణి బాగుచేసేవాడూ లేడు— విద్యార్థి జీవితం తెలియనికాలంలో ఉత్సాహకరంగా తిరిపోయింది. ఆ రోజుల్లో ఎట్లా ఉండే వాడో— ఆ దినాలు గుర్తుకు రావడంలేదు కూడా— అతడు ఉద్యోగంలో ప్రవేశించిన వేళా విశేషం ఎటువంటిదో ఈరోజుకు కూడా స్థిరంగా లేదు— ఎప్పుడూ దినదిన గండం నూరేళ్ళాయుష్షు ఉద్యోగం గూర్ఖయితే ఏటికి ఎదురీదుతునే ఉన్నాడు— ఆవలిఒడ్డు చేరడం అగమ్య గోచరంగా ఉంది. కనుచూపు మేరలో ఆనడంలేదు— పెద్దలయిన మిత్రుల ఆదరాభిమానాలకు పాత్రుడు కావడంవల్ల నిరుద్యోగి కాకుండా ఉండగలిగాడు— అర్హత ఉండికూడా లేని వాడు అనిపించుకున్నాడు— తనంతటతాను రిజయిన్ చెయ్యాలిగాని అధికారులచేత బయటకు నెట్టబడగూడదు— అదే ధ్యేయంతో ఉద్యోగ స్థిరత్వంకోసం ఎన్ని పాట్లు పడ్డాడో— యూనివర్సిటీ చుట్టూ ప్రభుత్వంచుట్టూ లెక్కలేనన్నిసార్లు తిరిగాడు— ప్రభుత్వం యూనివర్సిటీ చేయాలని, యూనివర్సిటీ ప్రభుత్వం చేయాలని అధ్యాపకులను ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో అన్నీ అనుభవించాడు. ప్రపంచ గూర్చి మానవుల్ని గూర్చి తెలుసుకున్నాడు— శారీరకంగా మానసికంగా బలహీను డయ్యాడు— అయినా అతడిలక్ష్యం నెరవేరాల. ఆ ప్రయత్నంమీదనే మిత్రుడు మదనమోహన్‌రావుగార్ని తీసుకు బయలు దేరాడు. మోహన్‌రావుగారు ఆంగ్లోపన్యాసకులు— ఆయనదగ్గర అతడికి చనువెక్కువ— ఎందుకంటే అతడు పియుసి ఇంగ్లీషు పరీక్షకు వెళ్ళినప్పుడు ఆయనే పాఠాలు చెప్పారు— కాని పరీక్ష యింగ్లీషులోనే పోయిందనుకోండి— తరువాత సంవత్సరం ఆయనదగ్గరకు వెళ్ళకుండానే పాసయ్యాడు. ఆయనకు అతడంటే సానుభూతి— ఎందుకంటే అతడికి అన్యాయంగా అన్యాయం జరిగిపోతూందికదా అని— అతడికి సాహాయ్యం చేయడానికి అతడు ఎప్పుడు ఎక్కడకు రమ్మన్నా తక్షణం బయలుదేరి వస్తాడు— వాళ్ళిద్దరూ కలిసి మరల యూనివర్సిటీకి బయలుదేరారు. అక్కడ వాళ్ళలాంటి సామాన్యులకు పని కావడం చాలా కష్టం— పని చేయించుకునే ప్రయత్నాలు సులువులు, మెళకువలు వాళ్ళకు తెలియలేదు— భగీరథ ప్రయత్నం చేయగా కొంత భోగట్టా సేకరించకలిగారు ప్రస్తుతం పనికాక పోయినా ఎప్పుడో ఒకప్పుడు అవుతుందని నిర్ణయించుకొని ఆవలిగేటుకు రాగలిగారు ఎట్టకేలకు—

సాయంకాలం యూనివర్సిటీ నుండి సిటీబస్సులో టౌనుకు వెళ్దాం అనుకోవడం శుద్ధ తెలివితక్కువ. ఇద్దరికీ ఓపిక లేదు— అయినా దారిలో రిక్షా ఎక్కడయినా దొరకవా అనే నమ్మకంతో మాట్లాడుతూ నడుచుకుంటూ వచ్చారు— రిక్షా దొరికింది. ఎక్కడ— ఎల్లమ్మతోట దగ్గర— ఇంతదూరం ఎట్లావచ్చారో— ఆశ్చర్య పోవడానికి ఓపికలేదు— ఆ కష్టాలు ఆ రిక్షా పల్లకీలో పడేసి బస్సుస్టాండు స్మశానానికి పోనిమ్మన్నారు. విశాఖపట్నం బస్సుస్టాండు వంటి వల్లకాడే నయం అన్న దృష్టితో— తీరా వెళ్ళేసరికి ఆఖరి బస్సు కూడా జారిపోయింది. ఇక మాడండి వాళ్ళవస్థ— విజయనగరం పోవాలంటే రాత్రి 12 గం॥ నైట్ ఎక్స్‌ప్రెస్‌బస్సు తప్ప మరోగతిలేదు— అంతవరకూ కాలం గడపాలి, ఎట్లా? అతడికి ఉన్న దురలవాట్లలో పుస్తకాలు కొనడం ఒకటి— అతడికి కావలసినవి, అతడు నచ్చినవి పుస్తకాలు బజార్లో కనపడితే ఆనాడు భోజనం మానేసయినా పుస్తకం కొంటాడు. విశాఖపట్టణం ఎప్పుడు వెళ్ళినా ముందుగా పుస్తకాలుకోసం పేవ్‌మెంట్లు వెతుకుతాడు. ఎందుకంటే అక్కడ వైస్‌ఛాన్సలర్స్‌కి యిచ్చిన కాంప్లిమెంటరీ పుస్తకాలు, యూనివర్సిటీ రీడర్స్, లెక్చరర్స్ అమ్మేసిన పుస్తకాలు కాంప్లిమెంట్రీ కాపీలు చవుగ్గా దొరుకుతాయి. తదుపరి గుప్తా బ్రదర్స్, బుక్ సెంటర్ చూడకుండా రావడం జరగదు. కొంత కాలక్షేపం కూడా కావాలికదా! షాపింగుకు బయలుదేరారు. దిగంబరకవుల రెండు, మూడుభాగాలు, తిరుపతి వేంకట కవుల పుస్తకాలు కొన్ని తీసుకున్నాడు—

అయిన కొన్ని ఆంగ్ల పుస్తకాలు కొనుక్కున్నారు. ఎట్లాగయితేనేం 8—30 గం॥ వరకూ ప్రొద్దుపుచ్చారు.

ఇక భోజనంచేయాలి. అట్లా కొంత కాలం గడపవచ్చు—విశాఖలో భోజనం చేసినా అర్థాకలే. హోటేళ్లన్నింటిలో పవరంగ్ హోటేలు కాస్తంత మెరుగు—ఏదో ఉప్పు, కారం రుచి చూడవచ్చు—తిన్నగా అక్కడకు పోయి సింపుల్‌గా యిద్దరూ ఓ పదిరూపాయల బిల్లు చెల్లించారు. తినడానికి సిద్ధపడ్డప్పుడు పైసాలకు వెనుకాడకూడదు అని వాళ్ల ఉద్దేశ్యం కాబోలు. రాత్రి 10 గం.వరకూ అక్కడే తచ్చాడారు. తిన్నగా సరస్వతి జంక్షను వరకూ వచ్చి ఏ లారీ అయినా దొరక్కపోతుందా అని ఓ గంట వరకూ ప్రయత్నించారు — ఎక్కడా లారీ దొరికిడి లేదు — రిక్షా చేయించుకొని బస్సు స్టాండుకు బయలుదేరారు.

ఆ రాత్రి 11 గం. కాలంలో ఆ బస్సు స్టాండులో వాతావరణం వర్ణనాతీతం—అడుగుతీసి అడుగు వేయడానికి వీలు లేకుండా పండుకున్నారు అంతా ఒక్క కుటుంబంలోని సభ్యుల్లాగ—కుంటి గ్రుడ్డి అనాధలు, కుష్ఠు వగైరా అనారోగ్యులు. వీరితోపాటు బస్సు తప్పిపోయిన ప్రయాణికులు. రంగారివారు—నిద్రపోయినవారు—నిద్రరాక కునికిపాట్లు పడుతున్నవారు. కథలు చెప్పుకొనేవారు కాలక్షేపం చేసేవారు—ఎన్నో రకాలు......

'మోహన్‌రావుగారూ ? వీళ్లనుబట్టి చూస్తుంటే భారతదేశం సామాజికవ్యవస్థ ఎంత పురోగమిస్తుందో అనిపిస్తుందండి' ...అతడు—

'ఏం— అలా అంటున్నావు' ఆయన.

'వేరువేరు ప్రదేశాల మనుష్యులు ఎంత ఐకమత్యంగా ఉన్నారో కదా అని' అతడు.

'ఐకమత్యంగా ఉంటే దేశం సాంఘికంగా అభివృద్ధి చెందుతుందంటే మంచిదే—కాని ప్రస్తుతం వాళ్లు అట్లా ఉన్నారా అని'...ఆయన.

'ఏం...ఎందుకుండగూడదు' అతడు.

'ఉండకూడదని కాదు—వీళ్లనుబట్టి దేశాన్ని గూర్చి మాట్లాడ్డం తెలివి తక్కువ' ఆయన.

'ఎందుకని' అతడూ

# అతడి కథ...

'వీళ్లు ఈ రాత్రి తలదాచుకోవడానికి మాత్రమే ఉన్నారు. కావాలంటే అడిగిచూడు — మా ఖర్మకొద్దీ ఉన్నాం అంటారు. తెల్లారితే ఎవరిదారి వారిదే.' ఆయన.

'సరేలెండి ... మనకెందుకు వాదన. కాస్తంత నడుం వాల్చడానికి చోటు వెతుక్కుందాం పదండి' ఒక్క కిటికీ బడ్డీ అయినా ఖాళీలేదు. టీ దుకాణాలు కూడా నిండిపోయాయి నిద్రలతో — మొత్తం బస్సుస్టాండు వెతగ్గా వెతగ్గా అదృష్టవశాత్తు ఒకచోట ఖాళీ బడ్డీ ఒకటి కన్పడ్డది. అక్కడ వాసనబట్టి అది పువ్వులు అమ్మే దుకాణంలాగ కన్పడుతుంది దానిపై ఒక గోనె ముక్క కూడా వేసి ఉంది. ఎవరో రిజర్వు చేసుకున్నారు కాబోలు ఆ స్థలం సరే ఎవరో వచ్చేవరకూ విశ్రమించ వచ్చుకదా ! పెద్దవారని కాబోలు మోహనరావుగారిని దానిపైకి ఎక్కించాడు, అతడిదగ్గర దిగంబర కవులను ఆయనకు తలగడగా యిచ్చాడు. ఇక తను. ఆ ప్రక్క చిన్న బల్ల ఉంటె లాక్కువచ్చాడు. ముక్కాలిపీటమీద నిల్చోవడానికి గంగిరెద్దు ఎంత తొందరపడుతుందో అలాగే అతడి ఆరడుగుల కళేబరాన్ని ఆ మూడడుగుల, వాల్చుకొళ్ల బెంచీపై పడవేసారు. అదృష్టవంతులు కొందరకు నిద్ర పిలవంగానే యిట్టే వస్తుంది. కాని అతడు అదృష్టవంతుడు కాదని ముందుగనే తెలిసిందికదా ! మేష్టరుగారు ఎప్పుడు నిద్రపోయారో చిన్నగురకతోసహా నిద్రిస్తున్నారు. పూర్వజన్మలో ఆయనకు చిన్న సంగీత వాసన ఉండిఉంటుంది. ఎప్పుడో నాన్నమ్మ తాతయ్యనుగూర్చి అన్న వాక్యం యిప్పుడతనికి గుర్తు వచ్చింది. తనకు యింటిదగ్గర నిద్ర పోవడానికి రెండు మూడు గంటలు యిటూ అటూ తిరిగి తేనేకాని నిద్రరాదు. అందులో ఇప్పుడు ఈ స్థలంలో నిద్ర వస్తుందా — గత స్మృతులను తలంచుకుంటూ వర్తమానంతో ఏం చేయాలో అర్థంగాక భవిష్యత్తు ఉత్సాహంగా ఉండాలని ఆశిస్తూ ఏవో పిచ్చిపిచ్చి ఆలోచనలు చేస్తున్నాడు — ప్రక్కనుండి వేడినీళ్ల వాసన వస్తోంది. ఎవరో ఒక ఆమె పగలంత బస్సులమీద సామాన్లు వేసిన తన పెనిమిటికి ఉడుకునీళ్లు పోస్తూ తన చేతులో గాజుల చప్పుడుతో ఆతని శరీరం రుద్దుతోంది. అంతమాత్రానికే తన కష్టాన్నంతా మరచిపోతాడు ఆ అల్ప సంతోషి— అనుకుంటూ ఆకాశంవేపు దృష్టి సారించాడు. నిర్మలంగా వుంది. సప్త మహాఋషులు, పిల్లలకోడి గొల్లవాడూ కావిడి అన్నీ సరిగ్గానే ఉన్నాయి ఆకాశంలో—చల్లని పిల్ల వాయువు చిన్నగా వీస్తోంది—'ఒరే నాకు అలవాటు లేదు గందా...కసింత తీసుకుంటాను...యింటికాడ మా నూకాలు అసలే అనుమానం మడిసి...'

'మరేం బయ్యం లేదునేరా...యిప్పుడే యింటికాడి కెళ్తావేటి...రెండు చుక్కలు తాగినావంటే ఇక చూడు నాయాల రిక్షా దానంతటదే పోద్ది... మరి నాలుగు పైసాలు ఎక్కువ వాగొచ్చు—ఏ తెల్లార గట్లో యింటికెల్లి తొంగుంటే నీ నాయిరాలు నూసిందా పెట్టింవా నెమ్మా...'

'...ఏవోరా...నాకు బయమేస్తుంది... గుండెల్లో మంట పుట్టుకొస్తుంది ... పెద్దోళ్లబేరం తగిలితే నాగనేం మానేస్నం రా...'

'మరేం లేదునేరా'''పెద్ద పెద్దోళ్లందరూ తాగిలిందనాలాడే మన రిక్షాల్లోనే గదరా ఆరింటికాడికి ఈడ్చి పడేత్తం... మరి నీ శర్లానికేంబాధ లేదునే... మరి కంత వాగించు...'

'...ఆరికేం...పెద్ద పెద్దవన్నీ తాగుతారు...శర్లాలు పెడిపోవు...'

'పెద్దవి తాగినా ... సిన్నవి ... తాగినా కొసకి అన్నీ ఒకటేరా సన్నాసి.'

'ఏందిరా...మరి గంటే...నీవు మరీ మొగమాటెట్టేస్తుండావు' ... అక్కడదో కాపురాల గుడిసె కాబోలు. చిన్నసంభాషణ వినిపిస్తోంది. పగలంతా రిక్షాలు పిరిగేలాగ కష్టపడి ఆ కష్టాన్ని మరిచిపోవడానికి సామాన్యులు చేసేపని. ఇందులో తప్పు లేదేమో!—ఇంతలో ఓ వడివయస్సువాడు వచ్చి 'ఓలు యిక్కడ తొంగున్నారు నా బడ్డీకాడ'...అతడి ఆలోచనలన్నీ ఒక్కసారి ఎగిరిపోయాయి. 'మేమేనయ్యా బస్సు

కోసం వచ్చాం ... ఇక్కడ కాళీగా ఉంటే కొద్దిసేపు కూర్చున్నాం. బస్సు రాంగానే వెళ్లిపోతాం లే, బడ్డీ సినేనా' అడిగాడు. 'నాదేగాని మీరొక్కసారి వెగండి. ఈ బెంగడీ ఆ టాప్పుమీదకేట్టుకొని ఒళ్ళిచ్చా న్నాము. మీరు తొంగుంద్రు' మా వాడునే ... మా మంచివాడనే అని మనస్సులో అభినందించి బల్లమీదనుండి లేవాగు. వాడు దానిపై నిలబడి పూజెంగీ టాప్పుమీద పెట్టుకొని బల్ల తుడిచి 'సిన్న గ్గిరవ్వొంటె యిత్తారా?' అడిగాడు 'ఓ' అంటూ జేబులో అగ్గిపెట్టెతీసి వాడి కిచ్చాడు. వాడు ముట్టుముట్టించి ఇస్తుగా ఆ బాతాళాని కొడుతున్న గుంపులో కూలబడ్డాడు.

* * *

అంతా నిశ్శబ్దంగా ఉంది. ఒకమూల ఎవడో ముసలివాడు నిద్రలో చిన్న ఊళ వదం పాడుతున్నాడు. దూరంగా రైలు యింజను ఆవిరి శబ్దం ఆ నిశ్శబ్దంలో చిన్నగా వినబడుతోంది. అతడితోం తచగం లేదు మేష్టారుగారు నిద్రలో ఉన్నారు. ఆ చిన్న బెంచీమీద అట్లాగే కూర్చున్నాడు. ఒకవంక చిన్న చిన్న మాటలు వినబడుతున్నాయి. 'ఏంటే ... నగే... నీ నిద్ర పాడు గానూ..నెగిమంటుంటే...మెద్దుముండా...' ఓ పురుషుని కంఠం—

'న్నెనాను నీతో ...... నాకు కుమ కొస్తుంది...' ఓ స్త్రీ కంఠం సమాధానం.

'పెందిలికడ మరి పెప్పినావుగందా... ఏవే...' అతడు.

'పెప్పితే పెప్పినాను... నీతో వస్తానని సెప్పినానేటి' ఆమె-ఏమిటో ఆ సంభాషణ కుతూహలంగా ఉంది. చూడ మున్నటుగా ఉంటుందేమో, బడ్డీ ప్రక్కగా వెళ్లి వాళ్ళు కన్పడేటట్లు నిలబడ్డాడు. వీధి దీపకాంతిలో ఆ దృశ్యం కన్పడుతోంది. ఒక నులకమంచం. కుక్కిది. దానిమీద ఓ స్త్రీ పండుకుని అటూ యిటూ కదులుతుంది. యౌవనం దాటిందని చెప్ప వచ్చు. కాని మరీ అంత పెద్ద వయస్సు కాదు. అసలు స్త్రీ వయస్సుకే శరీరానికి సంబంధం ఉండదేమో. బట్టలు చింపిరి చింపిరిగా ఉంది. గుండెలపై రవిక లేదు అర్ధనగ్నంగా అటూ యిటూ దొరుగుతుంది మంచంపై. ప్రక్కనే ఓ వవిమి దేళ్ళ వయస్సుంటుందేమో బాలిక నోట్లో వ్రేలు పెట్టుకొని ప్రపంచంతో సంబంధం లేకుండా పడుకుంది. మంచానికి దాళ్ళ వేసి ఓ నడివయస్సువాడు నిలబడి ఆమె వయ్యస్సుకు లాగుతున్నాడు. మందు మత్తులో ఉన్నాడేమో శరీరం అతని అదుపుతప్పి ఊగుతోంది. అట్లా చూస్తూనే ఉన్నాడు అతడు. ఆమె విదిలించు కుంటూనే ఉంది. మొదటిసారి ... రెండవ సారి...మూడవసారి...ఇంతలో మగాడిపై మనస్సుపడితే వాడు లాగంటే కథా వినూ మీను ఆనే పడిసినుంది. మనసు వదని స్త్రీని తీసుకెళ్లి రానానుడు తన స్వేచ్ఛా ప్రాప్తి నాశనంచేసుకున్నాడు. యిక లాభం లేదనుకుందో ఏమో ఒక్కసారి గొల్లుమని గోల పెట్టింది. '...బాబోయ్...వీడు నన్ను సంపేత్తున్నాడు నాయనోయ్ ఎవరినా నన్ను వట్టుకుంటారు...వస్తుందట అంద్రోయ్' దానాలు చేస్తోంది. ఒక్కసారిగా స్టేషనులో ఉన్నవారంతా లేచిపోయారు ఆ గోలకు. ఇంతలో ఒక పడుచుగాడు ఒక్క అడుగులో ఒక్కడుగువేసి 'ఏంటిరా ... పిచ్చి నేదూ అప్పుడు ... వదిలుందిలో యింట పని పెట్టావా ... నీకు అప్పనెల్లిళ్లు వేర్రా...యిదవా...' అంటునే ఉన్నాడు. మత్తులో ఉన్నాడేమో మనే అప్పటివాడు ఆ యువకుని పూటలు వినిపించుకోలేదేమో యింకా ఆమె చెయ్యిని లాగుతునే ఉన్నాడు. విడిచని యిలా కాదనుకున్నాడు కాబోలు యువకుడు.యువకరక్తం ఒక్కసారి లావాలా విజృంభించిందో ఏమో వాడ్ని ఒకే ఒక తన్ను తన్నాడు కాలు మడతేసి. అంతే, ఇక్కడన రక్తం అమెమీదికి చిమ్మింది. వాడు ప్రక్కనున్న ముళికి కాంతిలో పడ్డం, అప్పుడే ఓ రిక్షావాడు వాడ్ని బయటకు తీయడం అన్నీ క్షణకాలంలో జరిగిపోయాయి చూస్తుండగనే.

* * *


ఈ గొడవకు మోహనరావుగారూ లేచాడు 'ఏమిటోయ్ గొడవ' అంటూ 'రండి చూద్దాం' అన్నాడు. 'నేను చివరేవన్యూ. నీవు చూచావా' అంటూ కళ్ళు ముడిచాడు. 'ఏదో ఆడమనిషి గొడవ ఎవడో ఆ

(62వ పేజీ చూడండి)

డాక్టర్ కబుర్లు

## ముక్కు పట్టుకోనటం ఎట్లా?

హఠాత్తుగా ముక్కులో నుంచి నెత్తురు కారితే? కొందరు దూది పెడ్తారు. మరి కొందరు ముక్కుని వేళ్ళతో పట్టుకుంటారు ఇంకా కొందరు నెత్తి మీద ఐయాస్ వంటి పెడ్తారు. మూడనవసరం "క్లిప్పు" నిజంగా పనిచెయ్యదని డాక్టర్లు చెప్తారు. దూది పెట్టటం కూడా డాక్టర్లు సరిగ్గా పెడ్తేగాని పనిచేసే పని కాదు. ఇక ముక్కుని పట్టుకో వాలి..ఎలా? బట్టలు ఆరేయ్యటానికి వాడే క్లిప్పు వాడవచ్చు! బాగా ఉండదు, బాగా పని చేస్తుంది! నెత్తురు, ఉమ్మినేసి



ఇక కారటం ఆగిన తర్వాత క్లిప్ తీసివెయ్యవచ్చు...

హెచ్. ఎస్. హెర్వే

(కాకినాడ)

## గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. — సం॥


ఉచితం! ఉచితం!! ఉచితం!!!


### తెల్ల మచ్చలు

ఏ రకం తెల్ల మచ్చలైనా సరే వాని రంగు మరియు యితర చిహ్నాలు, మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మామూలు దినాలలో మారును. అటు పైన మామూలు చర్మంవలె నుండిపోవును ప్రచారం కొఱకు 1 సీసావందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

NAGINA CHIKITSALYA
P O KATRISARAI (GAYA)



వాయిదాల చెల్లింపు పై ట్రాన్సిస్టర్



రు 285/— వెలగల ప్రపంచ ప్రఖ్యాత "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు 10 వంతున చెల్లించి పొందండి ప్రతి గ్రామము నకు, పట్టణమునకు పంపవచ్చు నేడే వ్రాయండి

IMPEX INDIA (WAP)
P B 1045, DELHI—6.



6 నెలలు ఉచిత బహుమతి



కాశీ, & బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు జరీకొంగు, ఆకర్షణీయమైన నమూనాల తోను, రంగులతోను మామూలు గిరాకీ. పెగ స్టైలులో పూర్తిగా లభించును. 1 డిజైన్ - చీరె రు 13-50, 2 కి రు. 26; 3 కి రు. 37-50, 4 కి రు. 47. రెండు లేక అంతకుపైన చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.

ATLAS LIT CO. (APM-99)
P B 1329, Delhi 6


## అతడి కథ...

(15-వ పేజీ తరువాయి)

వంతం చెయ్యబోయాట్ట. నేను చూచి వస్తాను మీరిక్కడే ఉండండి' అంటూ అతను బయలుదేరాడు.

'ఉండవయ్యా. నేనూ వస్తాను' అంటూ అతడి వెంబడే ఆయనా బయలుదేరారు. అప్పుడ్నుండి లోకమే అట్లా ఉంది— ఎవరయినా బయలుదేరుతారు మోహనరావు గారు బయలుదేరారు ఆ పంచాయతీ పెద్దల్లో కలిసిపోయారు. ప్రక్కనేఉన్న వీధి దీపం క్రింద పంచాయతీ ప్రారంభం అయింది అక్కడున్న జనంలో మేష్టారు, అతడే కాస్త పెద్దతరహా మనుష్యులుగా కన్పడుతున్నారు. మిగిలిన వాళ్లనుబట్టి అక్కడ పెద్దమనిషి ఒక డ్రైవరులా ఉన్నాడు. అతడని నిలదీసి అడుగుతున్నాడు...

'ఎవడవురా నువ్వు'

'రిక్షావోణ్నండి' అన్నాడు మత్తులోనే

'నీ పేరేటి'

'ఈరిగాడ్నండి'

'ఏవూరు'

'అల్లిపురం'

'ఏదీ ... మొగం మూస్తియ్యండె సే...' అంటూ ఓ రిక్షా డ్రైవరు జుట్టుపట్టుకొని పైకెత్తాడు.

'ఓరి దొంగసచ్చినోడా...ఓర్ రండ్రోయ్. ఈ యెదవ మన స్టేండోడు కాదురా. ఎక్కడ్నుండో వచ్చి మన స్టేండోణ్ణంటుండాడు. ఇంతలో మరో రిక్షావాడు 'నాలుగు తగల్నియ్యండే. మత్తుదిగితే ఆడే సరింగా కూత్తాడు. అడ్డమైనెదవలు ఈడకొచ్చి మన డ్రైవర్ల పేరెట్టుకొంటారు.'

'ఇట్టాగైతే మన బతుకులు ఎక్కడ్రా' మరో రిక్షావోడు.

'నేసిపోని గొడవ తెచ్చినాడు. ఈ దొంగ నాయాలి'

'ఒరే నిబద్దంగా సత్తెం సెప్పరా విన్నాగ్గలాం ... మా పరువు తీయకురా నాయనా' తన ఒంటికాలితో కుంటివాడు కర్ర ఊతబుచ్చుకొని వచ్చాడు. అడగా రిక్షావాడిలాగే ఉన్నాడు ఆ రిక్షావాళ్లు తమ నీతి నిజాయితీకోసం వాడిదగ్గరనుండి నిజం చెప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతలో 'ఏహే ... వస్నాగ్గండ్రా.. మీకె గుడ్డా తెల్దు ... అది మొగుణ్ణి మూడ మండిరా ... ఎందరికాడ నాకు సెప్పింది. కావలిత్తే దాన్నె అడగండి...' అన్నాడు మన ఈరిగాడు. అందరూ ఒక్కసారిగా ఒకరి మొగాలు ఒకరు చూసుకున్నారు. 'అసలు దాని పిలండ్రా' అన్నాడు పెద్ద డ్రైవరు కొత్త ఉత్సాహంతో—ఏవో వాలుగురు గబగబావెళ్లి ఆమెను పిలుచుకొచ్చారు. అందరి దృష్టి ఈరిగాడిమీద నుండి ఆ యాడమనిషిమీద పడింది ఏమిటి విశేషం అన్నట్లుగా. ఆమె తత్తర పాటులో ఓలమ్మో... ఈడిసేత్తు లిరగ ... ఆడి జిమ్మడ... వాయిదారోడు అబద్దం సెబుతుండాడు ఆ యెదవ యెవడో నాకు తెల్దు...' అంటూ అదోదవోమని అంగం పెడుతూ మళ్లీ తన సులక మంచం చేరి పోయింది. 'గట్టిగా నాలుగివ్వండెయ్ ... మత్తుదిత్తు ఒగ్గితే సత్తెం కూత్తాడు. అద్దరేతిరికాడ మా మంచి గొడవ తెచ్చి పెట్టిండు...'

'ఒరే ఈరిగా... మరి గంటే విన్నేం అనం...కొంచెం సేదవడి సెప్పరా ... అసలు అది ఎవత్తెరా దాందేపూరు ఎందుకు ఈడకొచ్చింది అన్నీ కరకట్టుగా సెప్తితే ఉన్న పాలాన విన్నాగ్గత్తాం...'

'ఒరే సెపతాను యినండ్రా. ఈ దిక్కుమాలిన లోకం నిజాన్ని ఎప్పుడు నమ్మింది గనుక... మరే... సాయింత్రం నేను రిష్కా బేరంతో వచ్చినాను. బేరం దించేసి యింకో బేరం కోసరం స్టేండులో కాసంతసేపు నిలుసున్నాను. అప్పుడు యీ యెదవ వంజొచ్చి అడగా సెప్పకుండా నా బండెక్కేసి టేసను కాడ కెళ్లనీ అంది... అట్టాగే అన్నా... సాంవులు మదుంకాడి కెళ్లేసరికి రిష్కా నిలబెట్టమంది. నిలుసుండబెట్టా. ఏందమ్మా టేసని యిక్కడ గాదు...మల్లా మా పెద్ద టేసని వచ్చేసింది గదా అది లక్కడా...

'అంతదాకా అక్కర్నెద్దుకానీ... యింత ఈ రెండు రూపాయిలు నువ్వు తీసుకో'

'రెండు రూపాయిలెందుకూ... మప్పావలిస్తే సాలు'

'పరవానేదునే...ఉంచుకో'—'అట్టి నీతి ఈ యూరేవా?...'

'ఈ యూరు కాకపోతే ఇంకెందుకు వాగుతాను'

'ఏ స్టేండు'

'గిద్దలూరికి ఓ స్టేండేటి... ఎక్కడ బేరం దొరికితే అక్కడే ... మరి నీది యూరు.'

'నాదా...ఎక్కడో గోదావరి'

'ఈ యమ్మి నీ కూతురేనా'

'ఆ నాయమ్మే.. ఏం'

'ఏం పనిమీద వొచ్చినావికాడికి'

'ఏదైన పని చూసుకుందాం గదా అని ఒచ్చేసినా'...

'మరి నీ పెనిమిటి'

'అలగాడుంటే మంగలోడెందుకూ' అందట వెనకటికో బాపనమ్మ ఆ పచ్చి నోసు వచ్చినట్లు వచ్చాడా ఈ ముండను గూడా అంటగట్టి మరి వచ్చిండు. ఇప్పుడు బతకనేక చస్తుండాను. దీంతో ఈ యపావట్టం పెద్దదిగదా ఏ పనయినా దొరకదా అని ఏకంగా వొచ్చేసినాను.'

'మరి నువ్వు ఇక్కడ ఏ పని చేస్తావని...'

'ఒక పనంటూ ఏటి, నీకు తెలిసిన డ్రైవర్లూ ఆలా ఉంటారు గంతా. రాత్రికాడ స్టేండుకు వచ్చేత్తాను... మంచి మంచి బేరాలు వొస్తే రోజూ సిక్కాడా యిత్తాను.

'ఓలమ్మో...చేసింది యెదవపని దానికి తోడు బేరాలు మాడారా...నా బేరాలే నేను దొరక్కనేక చస్తుంటే...'

'నీకెందుకు రేలెంకి రమ్మ'

'సరేనే......'

'ఇదిరా జరిగింది..ఇప్పుడు చెప్పండ్రా.'

'సరేసేరా ... పోని యెదవని ఒగ్గేయండ్రో...'

'ఒగ్గేయండ్రా' ... అంటున్నారు — ఇంతలో వాళ్ళ నైట్ ఎక్స్ప్రెస్ బస్సు వచ్చేసింది అక్కడా బస్సు ఎక్కేసారు — దారిలో '...ఏమండీ మేష్టారు ఇంతసేపు పంచాయితీ చేసి అందరకందరూ ఒగ్గేయండ్రా, ఒగ్గేయండ్రా అని వదిలేసారు ఏమండీ...'

'ఓయి వెర్రివాడా 'అస్సలు కథ అక్కడ నుంచి ప్రారంభం అవుతుంది... ఒకు తెలీదా' అన్నారాయన— ●




కే. టి. కృష్ణమూర్తి ఆచార్యారిగారి

"మేల్ మాయిల్ మందు"

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

విక్రయమునకు

సిద్ధ డాక్టర్ శ్రీ టి. కృష్ణమూర్తి ఆచార్యారి & సన్సు

6/22, మేల్‌మాయిల్, (P O) N. A. Dt.

# ఐటెక్స్

సౌందర్య సాధనములు

ఐటెక్స్ కాటుక ఐటెక్స్ బిందీ తిలకం

ఐటెక్స్ కుంకుం పేస్టు




ARAVIND LABORATORIES

P. B. 1415, MADRAS-17